


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 23 జూలై 2025

పేజీలు 8


# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తాం

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**గడివేముల మెజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని దేవాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డిపాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం నాడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలోగడివేముల మండలంలోని దుర్వేసి గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిలు పాల్గొని గ్రామంలోనిఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించి వారి సమస్యలు ఏమన్నా ఉంటే అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటుచేసినసమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం

మిగతా 2లో

# నిండుకుండలా శ్రీశైల జలాశయం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది.కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతున్నడంతో డ్యాం ఒక్క గేటు ద్వారా నీటి విడుదలను

- శ్రీశైలం డ్యాం ఒక్క గేటు ఎత్తివేత
- గేటు స్విచ్ ఆన్ చేసిన ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి
- ఈ ఏడాది రెండవ సారి సాగర్ కు నీటి విడుదల
- ఇన్ ఫ్లో 88,623 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 94,663 క్యూసెక్కులు

జల వనరులశాఖ అధికారులు ప్రారంభించారు. ఈ మేరకు మంగళవారం 12:50 గంటలకు డ్యామ్ ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తి ఆరో నెంబర్ గేట్ స్విచ్ ఆన్ చేసి నాగార్జునసాగర్కు ఈ ఏడాది రెండో సారి నీటి విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఒక గేటును పది అడుగుల మేర ఎత్తి 27,478 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ప్రస్తుతం శ్రీశైలానికి జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 88,623 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ

మిగతా 2లో



డ్యాం ఒక్క గేటు ద్వారా నీరు విడుదలవుతున్న దృశ్యం

## లోకాయుక్తా ఆదేశంతో పోలవరం బాధితులకు అందిన నష్టపరిహారం

**కర్నూలు, మేజర్న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పునఃనిర్మాణం మరియు పునఃనిర్మాణ ప్యాకేజీ కింది నిర్వాసితులకు సరైన పరిహారం అందచేయడం ద్వారా పౌరుల హక్కులను పరిరక్షించడంలో ఏపి లోకాయుక్త మరియు ఉప-లోకాయుక్త సంస్థ మరోసారి కీలక పాత్ర వహించింది. పోలవరం ప్రాజెక్టు కింద ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రయోజనాల నుండి తమను మినహాయించడంపై నల్లాల వెంకట రమణమ్మ, నల్లాల శేషగిరిలు దాఖలు చేసిన ఫిర్యాదు నెం. 61/2019/బి1, 62/2019/బి1లలో ఫిర్యాదిదారుల నివాసాలు ప్రభావిత ముంపు ప్రాంతంలో ఉన్నప్పటికీ ఫిర్యాదివారిని లబ్దిదారుల జాబితాలో చేర్చకపోవటం విషయంలో లోకాయుక్త సంస్థ జోక్యం తరువాత ప్రాజెక్టు నిర్వాహకుడు మరియు ఎక్స్ ఆఫిషియో జాయింట్ కలెక్టర్, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ధవళేశ్వరం వారు ఫిర్యాదిదారులను నష్ట మెంటరీ డ్రాస్ట్

మిగతా 2లో

## పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

- జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ఘటన
- డీఐజీకి ఫిర్యాదు చేసిన బాధితుడు

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ రూరల్ పోలీసుల వేధింపులు తాళలేక ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన తరువాత ఈ ఘటన చోటు చేసుకుంది. సోమవారం డీఐజీ కోయ ప్రవీణ్కు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు బంధువులు తెలిపారు. బాధితుడు తెలిపిన

మిగతా 2లో



ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న పల్లె ప్రసాద్

## డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్తో వెంటాడుతున్న పోలీసులు

- చలానాలు కట్టలేక బెంబేలెత్తిపోతున్న మందుబాబులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్లతో వెంటపడుతున్న పోలీసుల నుండి తప్పించుకోవడానికి మందు బాబులు నానా తంటాలు పడుతున్నారు. అయినా పోలీసులు వెంటబడి పట్టుకొని భారీ జరిమానాలు విధిస్తున్నారు. జరిమానాలు కట్టలేకపోతే జైలుకు పంపుతుండడంతో మందబాబులు బెంబేలెత్తిపోతున్నారు. జిల్లాలో మందుబాబులు గత ప్రభుత్వంలో కల్తీ మద్యం ఉందని పక్క రాష్ట్రం తెలంగాణ, కర్ణాటకలకు వెళ్లి మద్యం సేవించి వచ్చేవారు. అయితే గత ఎన్నికల్లో చంద్రబాబు కల్తీ లేని నాణ్యమైన మందు అందిస్తామని చెప్పడంతో ఎన్నికల్లో భారీగా ఎగబడి కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసిన మద్యం ప్రియులకు నాణ్యమైన మందు ఇప్పటి దాకా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఇదిలాఉంటే జరిమానాలు మాత్రం మహేష్ బాబు భరత్ అనే నేను సినిమాలో మాదిరిగా ఉండడంతో మందుబాబులు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు.

మిగతా 7లో




## అటవీ శాఖ సొమ్ము స్వాహా..ముద్దాయిలు అరెస్టు

- రూ.4.37 కోట్లు కొట్టేసినఅటవీశాఖ రిటైర్డ్ ఏఓ చాంద్ బాషా
- 7 మంది పై కేసు నమోదు-పోలీసుల అదుపులో ఇద్దరు
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** అటవీ శాఖలో కోట్లలో సొమ్ము స్వాహా చేసిన కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డిఎస్పి రామాంజినాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక

మిగతా 2లో




సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రామాంజి నాయక్

# నిండుకుండలా శ్రీశైల జలాశయం

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి 883.70 అడుగులు నిల్వ సామర్థ్యం 208.2841 టీఎంసీలుగా నమోదైంది.ఇదే సమయానికి ఒక్క గేటు,రెండు జల విద్యుత్ కేంద్రాల ద్వారా నాగార్జునసాగర్ కు 98.663 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రానికి 32,086 క్యూసెక్కులు, ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి 36,480 క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,013 క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 957 క్యూసెక్కులు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 198 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.గడిచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 17.180 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టుభూగర్భజల విద్యుత్ కేంద్రంలో 17.408 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు.ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు నీటి విడుదలను ప్రారంభించి 15వ తేదీన డ్యామ్ అన్ని గేట్లు మూసివేసిన సంగతి తెలిసిందే.

**కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు :** శ్రీశైలం జలాశయం నుంచి ఈ ఏడాది రెండోసారి నీటి విడుదల కార్యక్రమాన్ని ప్రాజెక్టు అధికారులే చేపట్టారు.ఈ ఏడాది మొదటిసారి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నీటి విడుదల చేసిన విషయం తెలిసిందే.ముందుగా అధికారులు కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాయనం సమర్పించిన అనంతరం నీటి విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు.గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీశైలానికి మే నెలలోనే వరదనీటి ప్రారంభం కావడం విశేషం.ఈ నీటి విడుదల కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి, పలువురు ఇంజనీర్లు,శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు,ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గేటు ద్వారా విడుదల అవుతున్న నీటి దృశ్యాన్ని చూస్తున్న ఎస్ఈ,ఈవో

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగులో దాదాపుగా సూపర్ సిక్స్ పథకాలన్నిటిని పూర్తి చేశామని రాబోవు రోజుల్లో మిగిలిన వాటిని పూర్తి చేస్తామని ఆయన అన్నారు అలాగే దుర్వేసి గ్రామంలో సుంకులమ్మ గుడి కావాలని గ్రామ ప్రజలు కోరారని వారి కోరిక మేరకు త్వరలో అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించి గుడికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు అలాగే పాణ్యం నియోజకవర్గంలో కాల్వబుగ్గ దేవస్థానానికి నాలుగు కోట్లు మంజూరు చేశామని ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు అలాగే నియోజకవర్గంలోని మరిన్ని గుళ్ళు మంజూరు చేసి పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుందని ఆయన అన్నారు ఇప్పటివరకు సంవత్సర కాలంలోనే పాణ్యం నియోజకవర్గంలో ఎన్నో సీసీ రోడ్లు వేశామని త్వరలో గోరుకల్లు అలగనూరు రిజర్వాయర్లకు నిరుదులు మంజూరు చేసి వాటిని కూడా పూర్తి చేస్తామని వారన్నారు కాబట్టి ప్రతి ఒక్కరికి తెలియపరచడం ఏమనగా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జై సూర్య పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పంట రామచంద్రారెడ్డి పంట దిలీప్ కుమార్ రెడ్డి ఒడ్డు లక్ష్మీదేవమ్మ బొల్లవరం సుభద్రమ్మ ,బోధనం భాస్కర్, ఎన్ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి సీతారాం రెడ్డి మరియు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# అటవీ శాఖ సొమ్ము స్వాహా.. ముద్దాయిలు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

డిఎస్పి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ డిఎఫ్ఓ సాయిబాబా ఆత్మకూరు అటవీ శాఖ కార్యాయలంలో అడ్మినిస్ట్రేషన్, అకౌంట్ ఆఫీసర్గా పనిచేస్తున్న చాంద్‌బాష అటవీ శాఖకు చెందిన సొమ్మును చెక్కుల ద్వారా స్వాహా చేసినట్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. డిఎఫ్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. అయితే మొదట దాదాపు లక్షలు స్వాహా చేసినట్లు తేలడంతో స్టేషన్‌లో కేసు ఉండగానే రూ.19,5 లక్షలు బ్యాంకులో చెల్లించడం జరిగిందన్నారు.చాంద్‌బాషపై అటవీ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేసేందుకు ప్రత్యేక కమిటిని వేయడం జరిగిందన్నారు. అలాగే సిఐ రాముతో కలిసి కేసు విచారణ చేపట్టగా చాంద్‌బాష అక్క, తమ్ముళ్ళతో పాటు ప్రింటింగ్ ప్రెస్‌కు చెందిన వెంకటశివయ్య కుటుంబ సభ్యుల ఖాతాల్లో అటవీ శాఖకు చెందిన డబ్బులను మళ్లించి స్వాహా చేశారన్నారు. వివిధ చెక్‌పోస్టుల ద్వారా వసూలు చేసిన డబ్బును అటవీ శాఖ ఖాతాలో జమచేయకుండా రూఏ. 4.37 లక్షల రూపాయలను తన కుటుంబ సభ్యులు, ప్రింటింగ్ ప్రెస్ కుటుంబ సభ్యులతో కలిసి కాజేసినట్లు తెలిపారు. ఇందులో 7 మంది ముద్దాయిలు కాగా అందులో ఇద్దరైన చాంద్‌బాష తమ్ముడు మగ్బుల్‌బాష, ప్రింటింగ్ ప్రెస్ యజమాని వెంకటశివయ్యలను మంగళవారం పట్టణ శివార్లలోని ఉర్దూపాఠశాల వద్ద అరెస్టు చేశామని తెలిపారు. మిగిలిన వారిని కూడా త్వరలోనే అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి అయిన చాంద్ బాష కోర్టు ఆదేశాల ఉండడంతో అరెస్టు చేయలేదని, కోర్టులో విచారణ ముగిసిన వెంటనే కోర్టు ఆదేశాల మేరకు అరెస్టు చేస్తామన్నారు. ఇంకా విచారణ కొనసాగుతూనే ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పితో పాటు సిఐ రాము ఉన్నారు.

# 14 గ్రామాలకు త్రాగునీరు అందిస్తాం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎంవీఎస్ స్కీమ్ ద్వార మండలంలోని 14 గ్రామాలకు త్వరలో తాగునీరు అందిస్తామని ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డితెలిపారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ భవనం నందు ఎంపీపీ నసూరుద్దీన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంవీఎస్ స్కీం పనులు జర గుతున్నాయి. గాజులదిన్నె ప్రాజెక్ట నీటితో ఈ తాగునీటి పథకం కొనసాగుతుందన్నారు. మరో ఐదు నెలలో ఈ పనులు పూర్తి చేసి గోనెగండ్ల మండలంలోని 11 గ్రామాలకు ఎవి మ్మిగనూరు మండలంలోని 3 గ్రామాలకు తాగునీటిని అందిస్తామన్నారు. దాదాపు 45 కిలోమీటర్లమేర తాగు నీటి పైప్లైన్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీఆర్ఏఈ శివశంకర్ మాట్లాడుతూ మండలంలో మూడు విడతల కింద గ్రామాలలో ఎన్ఆర్ఆజీఎస్ నిధులతో గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులు చేపట్టామని దాదాపు రూ.4.25 కోట్లుతో పనులు చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో పనులు చేపడతామన్నారు. ఏవో హేమలత మాట్లాడుతూ మండలంలో 17950 హెక్టార్ల భూమి సాగు కావాల్సి ఉండగా 15373 హెక్టార్లలో పంటలు సాగు చేశారని రైతులు ప్రభుత్వం ప్రకటించిన పంట ల బీమా పథకంకు ఫీజును చెలించాలని కోరారు. యూరియా మండలంలోని ప్రతి గ్రామా రైతు సేవా కేంద్రాలలో ఉందని రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉన్నదని తెలిపారు. యూరియాను రైతులు ఎక్కువ మోతాదులో వాడరాదని కోరారు. తహసీల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ భూసమస్యలు ఏమైనా ఉంటే రైతులు సంప్రదించాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే ఐసీడీఎస్, పశుసంవర్ధనశాఖ, ఇరిగేషన్, విద్యశాఖ తదితర అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, కార్యదర్శులు ఎంపీడీవో మణిమంజరి, పలు శాఖల అధికారలు సిబ్బంది పాల్గొన్నారు.

## లోకాయుక్త ఆదేశంతో
# పోలవరం బాధితులకు అందిన నష్టపరిహారం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్అండ్ఆర్ పథకంలో చేర్చారని, మరియు ఫిర్యాదిదారులకు ఇంటి స్థలం కేటాయింపుతో పాటు రూ.6లక్షల36వేలు, రూ.25వేలు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద చెల్లించబడిందని నిర్ధారిస్తూ, చర్య తీసుకున్నారని నివేదికను సమర్పించారు. ముఖ్యంగా కమ్మరిలోన గ్రామం, తుని మండలంలోని అన్ని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల ప్రయోజనం కోసం ప్రభుత్వం రూ.9.50కోట్లు మంజూరు చేసింది. ఈ ఫిర్యాదు వలన ఫిర్యాదిదారులతో పాటు ఇతర ప్రభావిత కుటుంబాలకు కూడా ప్రయోజనాలు అందించబడ్డాయి. ఫిర్యాదిదారుల సమస్య పరిష్కరింపబడటంతో పి రజని ఉప–లోకాయుక్త ఈ ఫిర్యాదును మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో మరియు పునరావాస విధానాల పారదర్శకతను అధికారులు అమలు చేయటంలో లోకాయుక్త మరియు ఉప–లోకాయుక్త సంస్థ కీలక ప్రభావాన్ని ఈ కేసు నొక్కి చెబుతుంది.

# పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పల్లె ప్రసాద్, విలేఖరులతో మాట్లాడుతున్న ప్రసాద్ కుటుంబ సభ్యులు

వివరాల్లోకి వెళ్తే.. చాగలమర్రి మండలం గొడిగనూరు గ్రామానికి చెందిన పల్లె ప్రసాద్ తండ్రి నరసింహులు, తమ్ముడు సుబాష్‌లు 2017లో హత్యకు గురయ్యారు. మృతుడు సుబాష్ భార్య సుబ్బరత్నంకు అప్పుడే కొంత డబ్బు, బంగారం ఇచ్చి బంధువుల సమక్షంలో రాజీ అయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇదే కేసు విషయంలో సుబాష్ కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ప్రసాద్‌పై పోలీసులు ఒత్తిడి తేవడంతో పాటు వేధింపులకు గురి చేశారు. రూరల్ సీఐ మురళీధర్‌రెడ్డి స్టేషన్‌కు పిలిపించి అసభ్య పదజాలంతో దూషించారు. అందరి ముందు అవమానించారు. పెద్ద మనుషులను కూడా పోలీసులు బెదిరించారు. తాము చెప్పిన మాట వినకపోతే రేప్ కేసు పెడతామని బెదిరింపులకు గురి చేశారు. దీంతో పాటు తనను, తన కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. పోలీసులు తనతో రూ.8 లక్షలు అప్పు ఉన్నట్లు బలవంతంగా బాండ్లపై సంతకాలు చేయించుకున్నారు. గత కొద్ది రోజుల నుంచి పోలీసుల నుంచి వేధింపులు అధికం కావడంతో సోమవారం డీఐజీని కలిసి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బయటకు వచ్చి అప్పటికే తనతో పాటు తెచ్చుకున్న పురుగుల మందు ను సేవించారు. పక్కనే ఉన్న బంధువులు వారించే ప్రయత్నం చేశారు. పరిస్థితిని విషమించడంతో ప్రసాద్‌ను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.

# మంత్రి ఆనంను కలిసిన బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య బృందం

### మున్సిపాలిటీలో ఆలయాల్లో పనిచేసే అర్చకులకు రూ.10 వేలు చెల్లించాలి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల పరిధిలో ఉన్న ప్రైవేటు దేవాలయాలలో పనిచేసే అర్చకులకు కూడా ప్రభుత్వం రూ.10వేలు పారితోషికం ఇప్పించి ఆదుకోవాలని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నగరడోణ సుధీర్ ,ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లె ప్రభాకర్ శర్మ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. మంగళవారం నంద్యాల పట్టణానికి విచ్చేసిన మంత్రికి నంద్యాల జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సభ్యుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ.. మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాలలో పూజలు చేస్తున్న అర్చకులు చాలీచాలని జీతాలతో మనుగడ సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కనికరించి ఆయా ఆలయాలలో పనిచేసే అర్చకులకు కూడా రూ .10 వేలు పారితోషికం మంజూరు అయ్యేలాగా జీవో ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బనగానపల్లె మండలం నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి గర్భాలయంలో నందవరిక వంశస్తులకు గత 2 సంవత్సరముల క్రితం వరకు గర్భాలయ ప్రవేశం ఉండేదని ఈ ఆచారాన్ని అర్ధాంతరంగా నిలిపివెయ్యటం జరిగిందని మంత్రికి వివరించారు. నందవరికుల వంశస్తులవల్ల ఈ ఆలయం అభివృద్ధి చెందినదని కావున జ్యోతుల సమయంలో కాకుండా సాధారణ సమయాలలో నందవరిక వంశస్తులకు గర్భాలయ ప్రవేశంతో పాటు అమ్మవారికి వడిబియ్యం సమర్పించే అవకాశం, స్పర్శ దర్శనాలను కల్పించాలని రాష్ట్ర కార్యదర్శి సుధీర్ మంత్రిని కోరారు. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య విజ్ఞప్తి పట్ల మంత్రి ఆనం కూడా సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సుధీర్ మంత్రి ఆనం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్రసలహాదారుడు కరణం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ : మాజీ ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మండల పరిధిలోని కడమలకాల్వ గ్రామంలో ప్రారంభమైన బాబు షూరిటీ –మోసం గ్యారెంటీ కార్యక్రమం సాయంత్రం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ హామీలు నెరవేర్చలేని తన అసమర్థ పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు గోదావరి, బనకచర్ల అనే కొత్త రకం ఆలోచనను ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరిగిందని అన్నారు.రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళనలు చెందుతున్నారని దుయ్యబట్టారు. మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో పొగాకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొనేవారు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ శశికళరెడ్డి, బారెడ్డి భాస్కర్‌రెడ్డి, రాగాల బాబులు, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, శివశంకర్‌నాయుడు, కడమలకాల్వ బాలస్వామి, కోటేశ్వరుడు, బాలసుంకన్న, శింగవరం బురగయ్య, దాసరి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనం జాతీయ జెండా

**– జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్‌బాబు**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఐక్యతకు, క్రమశిక్షణకు మారుపేరు మన జాతీయ జెండా అని జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రామకృష్ణా అటానమస్ డిగ్రీ కళాశాలలో నేషనల్ ఫ్లాగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ భారత దేశం ఐక్యతకు నిదర్శనమని, జాతీయ జెండాను పట్టుకోవడం గర్వంగా భావించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా దేశ భక్తి,క్రమశిక్షణను అలవచ్చుకోవాలని అన్నారు. జాతీయ జెండా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ జాతీయ జెండా మూడు రంగులు కాదని, జాతీయ జెండా త్యాగం, ఐక్యత, స్వాతంత్ర స్ఫూర్తి కలిగించే పతాకని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను కళాశాల




ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు

యాజమాన్యం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి, శ్రీకాంత్, సంపత్, మురళీధర్, లక్ష్మీ, దుర్గ, కమల్‌ఖాన్, ఇంతియాజ్.జాఫర్, పీజీ, డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా ప్రస్థాన సేవలు, లెనిన్‌క్లాత్ పై సమీక్ష



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మహాప్రస్థాన సేవలు మరియు పేషెంట్ల స్వచ్చ సప్తవర్ణ దుప్పట్ల సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెత్ రిజిస్టర్‌ను ఆసుపత్రిలో చనిపోయిన వారిని ఏవిధంగా తరలిస్తున్నారని ఆరా తీసి అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా ప్రస్థానం డ్రైవర్లు విధులలో ఉన్నవారు స్పందించకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో ఏడు రోజులకు గాను ఏడు కలర్ల దుప్పట్లు ప్రతిరోజు మారుస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, ఇంచార్జ్ సిఎస్ఆర్ఎం డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధూ సుబ్రమణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, మహప్రస్థానం మేనేజర్ ఆఫీజ్, సూపర్‌వైజర్ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను సత్కరించిన డిప్యూటి కమీషనర్లు



మంత్రి ఆనంను సత్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంద్యాలకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డిని మద్దిలేటి స్వామి ఆలయ డిప్యూటి కమీషనర్ రామాంజనేయులు, దేవాదాయ శాఖ కర్నూలు మల్టీ జోన్ డిప్యూటి కమీషనర్ పట్టెం గురుప్రసాదులు వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల దేవాదాయ శాఖ అధికారి మోహన్, కొత్తూరు దేవస్థానం ఆలయ ఈఓ రామకృష్ణ, గ్రూపు ఆలయాల ఇన్‌స్పెక్టర్ హరి చంద్రా రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిలేటి స్వామి, పాల్గొన్నారు.

## వలసల రామకృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మంగళవారం వలసల రామకృష్ణ స్వగృహానికి చేరుకొని పరామర్శించారు.

## బీజేపీ కర్నూలు జిల్లా అంకాలరెడ్డికి ఘన స్వాగతం



**డోన్, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతాపార్టీ కర్నూలు జిల్లా ఇంచార్జ్ అంకాలరెడ్డికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డితోపాటు బీజేపీ నాయకులు ఆర్మీ రామయ్య, నంద్యాల జిల్లా ఐటి సెల్ కన్వీనర్ అరటిబోలు వీరేష్, రాజ్‌పుత్ కమలేష్, హెచ్.కె.నాయుడు, ముదిరాజు లక్ష్మీనారాయణ, డాక్టర్ పోల వెంకటేశ్వర్లు కలిసి మంగళవారం పట్టణ సమీపంలోని మ్యాక్స్–4 హోటల్ దగ్గర ఘనంగా స్వాగతం పలికారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ ప్రోగ్రాం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు నేడు బుధవారం స్థానిక విద్యుత్ భవన్‌లో డయల్ యువర్ ఎస్ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్‌పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉమాపతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నందు విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ సరఫరాలో లోఓల్టేజి సమస్య, విద్యుత్ సిబ్బంది అందుబాటు విషయాల గురించి మరియు ఇతర విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 7382614308కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయాలని కోరారు.

## ఆశాజనకంగా పంట ఉత్పత్తుల ధరలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌కు పంట ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. వేరుశనగకాయలు క్వింటాలు ధర రూ.7269లు, మినుములు క్వింటం ధర రూ.6709లు పలికింది. వాము క్వింటం ధర రూ.17288లు, కందులు క్వింటం ధర రూ.6360లు, శనగలు క్వింటం రూ.5629లు, కొర్రలు క్వింటం రూ.3210లకు వ్యాపారులు కొన్నారు. ఉల్లి క్వింటం రూ.1279, మిర్చి(తాలురకం) క్వింటం రూ. 1199లు పలికింది. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట ఉత్పత్తులకు ధరలను ప్రభుత్వం కల్పించింది.

## టిడ్కో గృహాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

**– నగరపాలక కమీషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** టిడ్కో గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జగన్నాథగట్టుపై ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడారు. విద్యుత్ దీపాలు, రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం, పోలీస్ ఔట్‌పోస్ట్, ప్రాథమిక పాఠశాల, సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా సదరు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, టిడ్కో ఈఈ సూర్య నారాయణ, డిఈఈ రవిగుప్తా, స్పెషలిస్ట్ అధికారులు పెంచలయ్య, మధు, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కంటి చూపుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు రమేష్ పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ నంద్యాల వారి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ నియోజక వర్గంలోని 4 మండలాల్లో జులై 22వ తేదీ నుంచి అక్టోబర్ 30వ తేదీ వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం తరుపున కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఉయాలవాడ మోడల్ స్కూల్‌లో 25 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని, వీరికి కంటి అద్దాలు ఇచ్చేలా జిల్లా కేంద్రానికి రెఫర్ చేశామని అన్నారు. విద్యార్థులు తాము రోజు తీసుకునే ఆహారంలో విటమిన్– ఏ తప్పకుండా ఉండేటట్లు ఆకు కూరలు, కోడి గుడ్లు, పాలు, క్యారెట్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైసిపిలో చేరిన 10 కుటుంబాలు



పార్టీలో చేరిన వారు కాటసానిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజక వర్గం పాణ్యం మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన దాదాపు 10కుటుంబాలు వైసిపి పార్టీలో చేరారు. మంగళవారం తమ్మరాజు పల్లె గ్రామ వైసిపి నాయకులు కోడె శేషయ్య ఆధ్వర్యంలో వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. గోవర్ధన్, ఎం మహేంద్ర, పి హరీష్, సి వేణు, ఎన్ శ్రీధర్, ఎన్ కేశవ, ఎం మద్దిలేటి, పి రాజేష్, ఎం మహేంద్ర మరియు పి షేక్ష హుస్సేన్ కుటుంబాలు వైసిపి పార్టీలో చేరాయి. వీరికి కాటసాని రాంభూపాల్ రెడ్డి వైకాపా కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అనంతరం కాటసాని రాంభూపాల్ రెడ్డిని గజమాలతో సత్కరించారు.

## 25న జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు ఈ నెల 25వ తేదీన జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు అండర్–14, అండర్–19బాల బాలికల విభాగాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు 3నుంచి పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరగబోయే 19వ రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 7013886343కు సంప్రదించాలన్నారు.

సూర్య

బుధవారం | 23 జూలై 2025

# యాస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలి

- సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు
- నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** యాస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని, సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు ఇవ్వనున్నట్లు నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ నుండి నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం, అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ఈ నెల 28 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు జరగనున్న సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ గురించి వివరించారు. నిర్దేశించిన ఆరు సూచికలు సాధించిన జిల్లాలకు అవార్డులు, ప్రశంసాపత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వీరికి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో అవార్డులు ఇస్తున్నామని, ఈ నెల 28నుండి ఆగస్టు 2లోగా అవార్డులు గవర్నర్, మంత్రులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సిఈఓ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, పిపిఓ భాస్కర్, డి ఈఓ శామ్యూల్ పాల్, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్ఓ శాంతికళ, పశు సం వర్ధక శాఖ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జెడి వర లక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసులు, ఆర్ఐఓ లాలెప్ప, డివిఈఓ సురేష్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, హొళగుంద, మద్దికెర, చిప్పగిరి మండలాల డెవప్‌మెంట్ అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భోగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం



**గడివేముల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామ నారా యణరెడ్డి, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకట్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మంగళవారం శ్రీ దుర్గా భోగేశ్వర స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించా రు. అనంతరం ఆలయ అధికారి, ఆలయ అర్చకులు మంత్రి మరియు ఎమ్మెల్యేలకు పూలమాలలతో శాలువాతో సత్కరించి, ఆలయ మెమొంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి, దేశం సత్యనారాయణ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల నిర్వాసిత కుటుంబాలకు నీటి కష్టాలు

-నీటి సమస్యను పరిష్కరించాలని

మాజీ ఎమ్మెల్యేకి మొర పెట్టుకున్న టిడ్కో నివాసితులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్ ఆర్ బి సి బీసీ కాలనీలో ఉన్న టిడ్కో గృహాలకు గత 10 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని టిడ్కో నివాసితులు నం ద్యాల మాజీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి మొర పెట్టుకున్నారు. సమస్య విన్న శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ తో ఫోన్ లో మాట్లాడి సమస్య ను పరిష్కరించాలని కోరారు. అలాగే వీధి దీపాలను ఏర్పాటు చేయా లని కోరారు. సమస్య విన్న కమిషనర్ శేషన్న కాలనీలో పర్యటించి పరి స్థితిని సమీక్షిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్యను విని పరిష్క రించే బాధ్యత తీసుకున్న శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# ర్యాంకుల పంట పండించండి .. రెట్టింపు ప్రోత్సాహకాలు అందుకోండి



సన్మాణం పొందుతున్న పూర్వపు విద్యార్థి ( యుకే ఉద్యోగి)

**నందవరం, ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి)** ఉన్నత చదువులు చదువుకోవడానికి 10వ తరగతి మొదటి బీజం ఇక్కడ ర్యాంకుల పంటపండించాలి..పూర్వపువిద్యార్థులు అందించే ప్రోత్సాహకాలు రెటిట్టంపుగా అందుకోవాలని పూర్వపు విద్యార్థులు ప్రతాప్ కమలాకర్‌శెట్టి( బ్రిటన్‌లో ఉద్యోగి) , కరణం సుధీర్, కరె రమేష్, రాజాశరత్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం నందవరం మండలం నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మొదటి మూడు స్థానాల్లో ర్యాంకులు సాదించిన 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు అద్దెపల్లి జాన్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో నాగలదిన్నె ఉన్నత పాఠశాలను పదవతరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో ఉంచేందుకు విద్యర్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ర్యాంకుల పంట పండించాలని ఆకాంక్షిచారు. ఈఏడాది ప్రథమ బహుమతి రూ. 10 వేలు తీసుకుంటున్న విద్యార్థులు. రానున్న ఏడాదిలో రెట్టింపుగా అంటే 20 వేల రూపాయలు అందుకోవడానికి 10కి 10 ర్యాంకులు అందుకున్న ప్రతి విద్యార్థినీ , విద్యార్థి కష్టపడి చదువులను కొనసాగించాలన్నారు. గురుతర బాద్యతగా అద్యాపకులుగా చదువులు చెప్పడం జరుగుతుందని వాటిపై పాఠాలు వినడంలో ద్యాస ఉంచి క్రమశిక్షణతో చదువులు కొనసాగించిన ప్రతి విద్యార్థి ఉన్నతశిఖరాలు చేరుకుంటారని పాఠశాల ప్రదానోపాద్యాయులు జాన్సన్ విద్యర్థులకు సూచించారు. ఇక మీముందున్న ఐదేళ్ల చదువుల కష్టం జీవితానికి మలుపు మార్గం వేసుకున్న వారు అవతారన్నారు. అనంతరం ప్రథమ ర్యాంకు సాదించిన మేకల చరితకు రూ.10 వేలు నగదుతో పాటు మెమోంటోను అందించారు. ద్వితీయ ర్యాంకు సాదించిన వడ్డెబాలాజీ కు రూ. 8




ప్రోత్సాహకాలు అందిస్తున్న దృష్యం

వేలుతో పాటు మెమోంటో అందించారు. అలాగే తృతీయ ర్యాంకు సాదించిన బోయ సురేంద్రకు రూ, 6 వేలు మొమోంటోను అందించారు. ఇకపై ర్యాంకులు మీవి రెట్టింపు పారితోషికం పూర్వపు విద్యార్థులది అందుకోవడానికి మరో ఐదు, ఆరు నెలలు కష్టపడి చదవడమే మీ ముందున్న లక్ష్యం అన్నారు. 10కి 10 పాయింట్లు ఎంత మంది విద్యార్థులు సాదిస్తే అంత మందికి 20 వేల రూపాయల పారితోషికం అందించడానికి ముందుంటాం అని విద్యార్థులకు నూతనుత్తేజాన్ని అందించారు. పాఠశాల అద్యాపక బృందం, పూర్వపు విద్యార్థులు చాంద్‌బాషా తదితరులు పాల్గోన్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్ర త మరియు రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.

# సహకార సంఘాల ద్వారానే రైతుల అభివృద్ధి సాధ్యం



సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్వీ రామాంజినేయులు తో ప్రమాణా స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** సహకార సంఘాల ద్వారనే రైతుల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం గోనెగండ్ల సహకార సంఘం ఆవరణంలో ప్రాథ మిక వ్యవసాయ సహకర పరపతి సంఘం మండల పాలక వర్గ సభ్యుల ప్రమాణా స్వీకార కార్యక్రమం జరిగింది. అంతకు ముందు గంజహళ్లి రోడ్డు నుంచి సహకారం సంఘం కార్యాలయం వరకు టీడీపీ నాయకులు బీవీ తో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్వీ రామాంజినేయులుని, డైరెక్టర్లు గా కడపల రమేష్ కురువ వెంకటేశ్వర్లతో ప్రమాణాస్వీకారం చేయించారు. బీవీ దగ్గర ఉండి వారిని తమ స్థానాలలో కూర్చోపెట్టారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష పదవీబాధ్యతలు చేపట్టాన రామాంజినేయులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి. వారికి రుణాలు, ఎరువులు, అందిస్తామని ఎమ్మెల్యే తమ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానివ్వమన్నారు. తమను ఈ పదవులకు ఎంపిక చేసిన ఎమ్మెల్యే బీవీకి, రైతులకు, టీడీపీ కార్యకర్తలకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవి. మగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు. బేతాలబడేసా, గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రవే ష్నాయుడు, కాంట్రాక్టర్ షేక్షావలి, చిన్ననేలటూరు నాగన్న, హరికృష్ణ, ఎర్రబాడు శ్రీనివాసులు, పుట్టపాశం వెంకటేశ్వరాచారి, శ్రీధర్, నూరహమ్మద్, మహల్ రహంతుల్లా, కైరవాడి జయరామ్ గౌడ్, ఫకృద్దీన్, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్‌ను కలిసిన మహిళా డిఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజను కర్నూలు మహిళా పిఎస్ డిఎస్పీ శ్రీనివాసాచారి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. జిల్లాలో మహిళల హక్కులను కాపాడాలని, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే లక్ష్యంతో బాగా పనిచేయాలని, బాధిత మహిళలకు అండగా నిలవాలని, త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలని మహిళా కమీషన్ చైర్ పర్సన్ పోలీసు అధికారులకు సూచించారు.



మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ శైలజకు పుష్పగుచ్చం అందిస్తున్న డిఎస్పీ

# ఉన్నత పాఠశాలలో సదుపాయాలు కల్పిస్తాం : కలెక్టర్ రాజకుమారి



కాదర్‌బాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**పట్టణంలోని కాదర్‌బాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక కాదర్‌బాద్ నరసింగరావ్ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, తెలుగుతల్లి ఉద్యానవనాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పాఠశాలకు డ్రైనేజీ వసతి కల్పించడం, ప్రహారీ గోడను ఎత్తు పెంచాలని, పురుషులకు, మహిళలకు వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో పేరుకునిపోయిన మట్టి దిబ్బలను నెలరోజుల లోపు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం, కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు పెద్దపీటవేస్తూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సదరు కార్యక్రమాన్ని వచ్చేనెల ఈ పాఠశాలలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తెలుగుతల్లి ఉద్యానవనం వాకింగ్ ట్రాక్‌లో కలెక్టర్ కలియతిరిగి పారిశుధ్యం అంశాలను పరిశీలించారు. ఉద్యానవనం లోపల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు ఆట పరికరాలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యానవనంలో నీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యానవనానికి వచ్చే సందర్శకులకు సరిపడ బెంచ్‌లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం అసదుల్లా, కార్యదర్శి దస్తగిరి, పద్మజ, షరీఫ్, గురురాజ ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# కెవిఆర్ కళాశాలకు తనకు విడదీయని బంధం ఉంది : ఆర్ఐఓ జి.లాలెప్ప



జి.లాలెప్ప దంపతులను సన్మానించిన కళాశాల బృందం, విద్యార్థినీలు

**డోన్, మేజర్‌న్యూస్:** కెవిఆర్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుచరణ్ అధ్యక్షతన నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్ఐఓ లాలెప్పకు ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కళాశాల నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వృత్తి విద్యా అధికారి డాక్టర్ సురేష్‌కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కొట్టే చిన్నయ్య విశిష్ట అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కొట్టే చిన్నయ్యలు మాట్లాడుతూ కెవిఆర్ కళాశాల సొంత అస్తిత్వం కాపాడటానికి లాలప్ప ఎంతో కృషి చేశారని, ఆయన కృషి వలన కళాశాల సొంత భవనాలు ఏర్పడ్డాయని, నిత్యం కష్టపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, అద్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా నేడు ఆర్ఐఓగా వివిధ హోదాలలో పనిచేశారని, ప్రతిసారి ఆయన విజయం సాధించారన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభుచరణ్ మాట్లాడుతూ కెవిఆర్ కళాశాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు జి.లాలెప్ప తీసుకొచ్చారన్నారు. సన్మాన గ్రహిత నూతన ఆర్ఐఓగా బాధ్యతలు చేపట్టిన జి.లాలెప్ప మాట్లాడుతూ దాదాపు 12 సంవత్సరాల నుంచి ఇదే కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసున్నానని, తనకు 1200ల మంది అమ్మాయిలను తన కుమార్తెలుగా భావిస్తానని, వారి అభివృద్ధి కొరకు నిత్యం పాటుపడాలని, ఇదే తన తపన అన్నారు. అనంతరం అద్యాపక, అద్యాపకేతర బృందం ఘనంగా సన్మానించారు. విద్యార్థినీలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ముందడుగు

**– సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి**

**– రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**



మాట్లాడుతున్న మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం ప్రభుత్వ ఆసుపత్రిలోని సఖి వన్ స్టాఫ్ సెంటర్‌ను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సందర్శించారు. బాధిత మహిళలతో మాట్లాడి మాట్లాడి సమస్య తెలుసుకుని ఓదార్చి కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్‌లో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు మహిళల భద్రతకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఒక మహిళకు ఒక సంఘటన జరిగిన తరువాత న్యాయం చేయడం కోసం ముందుకు రావడం కాదు అసలు సంఘటనలు జరుగకుండ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. అందులో భాగంగానే ఆడపిల్లలకు అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాలలో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్‌లు మహిళలకు వెన్నంటు ఉండి బ్యాక్ బోన్‌ల పని చేస్తాయన్నారు. ఈ సెంటర్లలో మహిళా అధికారులు మాత్రమే ఉంటారని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఏ సమస్యలు వచ్చినా ఈ సెంటర్ ద్వారా చట్టపరంగా సాయం చేయడంతో పాటు కొన్ని రోజులు షెల్టర్ కూడా ఇస్తారని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్‌తో సమన్వయం చేసుకొని మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో స్నేహం పేరుతో మాయమాటలతో టీనేజీ అమ్మాయిలు మోసపోయి సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అందు చేత మహిళలు ముందుగా ఏ విధంగా నడుచుకోవాలి, సాటివారితో ఎలా మెలగాలి తమకు తాము ఎలా రక్షించుకోవాలనే తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. రాయలసీమ జిల్లాలలో ట్రైబల్ గ్రామాలు ఉండడం చేత అవగాహన లోపంతో బాల్య వివాహాలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో చైతన్యం నింపాలని అధికారులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఐసిడిఎస్ పిడి నిర్మల, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండదండలు అంధించడమే మా ధ్యేయం.!

**- ఘనంగా డీఈఎఫ్ వేడుకలు - డీఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, - సెక్రడ్ సంస్థ డైరెక్టర్ తిప్పన్న**




**కర్నూలు, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు అండదండలు అంధించడమే తమ ధ్యేయమని ధ్యేయం డిఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, సెక్రెడ్ సంస్థ డైరెక్టర్ తిప్పన్న, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ నాగరాజు గౌడ్, దివ్యాంగుల ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ క్రిష్ణుడు, టిడిపి దివ్యాంగుల విభాగం సెక్రటరీ నీలా జోజిబాబు అన్నారు. మంగళవారం కర్నూలు పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో డీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారిక కోసం వారి యొక్క జీవిత వెలుగుల కోసం ఎప్పుడూ వెన్నంటి ఉంటామని తగిన సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు ఎం. శివశంకర్, కె ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, కోశాధికారి ఆదిశేషయ్య, సలహాదారులు రామాంజనేయులు మాట్లాడుతూ కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం 2016–వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, ఈ 2016 చట్టాన్ని అమలు చేసినప్పుడే మా జీవితాలు వికసిస్తాయని పేర్కొన్నారు అలాగే మా దివ్యాంగులకు సంబంధించిన సామాజిక హక్కుల కోసం చట్టాల కోసం రాయితీ రిజర్వేషన్ల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని ఆటు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు ఇటు దివ్యాంగులకు ఓ వారధిలా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామస్థాయి దగ్గర నుంచి మండల స్థాయి వరకు డిఈఎఫ్ ను బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ మండలాల డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకుని ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రిని సన్మానించి అంబేద్కర్ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవికుమార్‌లు మాట్లాడుతూ 1950లో జనాభాను ఆధారం చేసుకుని ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతంగా రాజ్యాంగ నిర్మాతలు నిర్ణయించారని అన్నారు. అయితే ప్రస్తుతం ఎస్సీల జనాభా దేశంలో 25 శాతం వరకు ఉంటుందని ఎస్టీల జనాభా 10 శాతం వరకు ఉండవచ్చని అన్నారు. కావున ప్రస్తుత జనాభా ప్రాతిపదికన ఎస్సీల రిజర్వేషన్ 25 శాతానికి ఎస్టీల రిజర్వేషన్ 10 శాతం వరకు పెంచాలని మంత్రిని కోరారు. అంతేకాకుండా పదోన్నతులతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని అయితే ఈ రిజర్వేషన్లలో అడిక్వసి వలన పదోన్నతిలో రిజర్వేషన్ అనేది నామమాత్రంగా ఉందన్నారు. మెరిట్‌లో ఎన్నికైన ఎస్సీ, ఎస్టీలను రిజర్వేషన్లలో చూపించడం వల్ల ఎస్సీ, ఎస్టీ క్యాటగిరిలో ఎన్నికైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్టీ, ఎస్సీలకు న్యాయం చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గుడిపల్లి సుజిత ఆనంద్ స్వరూప్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దయ్య, ఓబయ్య, వెంకటేశ్వర్లు, సంజీవరావు, ప్రతాప్, రాజశేఖర్, వీరేష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలు త్వరలోనే పూర్తి చేస్తాం

**– మంత్రి ఎన్‌ఎండి ఫరూక్**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వ** హయాంలో ఆగిపోయిన టిడ్కో గృహాలను త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 21వ రోజు మంగళవారం నంద్యాల పట్టణంలోని 27వ వార్డు దేవనగర్‌లో కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పాలన గురించి వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్ధత పాలన వల్ల గిపోయిన టిడ్కో గృహాలను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అర్హులైన పేదలందరికి గృహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దెబ్బతిన్న రహదారులను బాగు చేయడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డు, బూత్, యూనిట్ ఇన్‌చార్జీలు, వార్డు అధ్యక్షులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

# పీ-4 తో పేదరిక నిర్మూలన



మాట్లాడుతున్న ఎంఈఓ న్యాంతుల్లా

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పీ –4 కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రత్యేకాధికారి ఎంఈఓ న్యాంతుల్లా తెలిపారు. మంగళవారం మండలం లోని మల్లెవేముల సచివాలయ ఆవరణంలో సర్పంచ్ ఈదుల సరోజమ్మ అధ్యక్షతన పీ 4 గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్, ప్రజల,భాగస్వామ్యంతో అణగారిన పేదలను బంగారు కు టుంబాలుగా ఎంపిక చేశామన్నారు. ఈ బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను ఎం పిక చేసుకోవడం జరిగిందన్నారు. సచివాలయ పరధిలోని మల్లెవేముల,గొట్లూరు గ్రామ పంచాయతీల పరిధిలోని 4 కుటుంబాలను పీ4 సర్వే ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు.వారికి మార్గదర్శకుల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేస్తా మన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగార్జున, టిడిపి నాయకులు ఈదుల ప్రతాప్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి,వెంకటరామిరెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి

**బాబు పాలన అంతా మోసపూరితం**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి సర్పంచుల వరకు అన్ని స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల విజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చాగలమర్రిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం బాబు షూరిటీ మోసంగ్యారంటీఅనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన నాటినుండి నేటి వరకు ప్రజలను మోసం చేస్తూనే కాలం గడుపుతున్నారు. మరి ఒకసారి 2024 లో కూటమితోఅధికారంలోకి వచ్చి రాకముందు ఆరు సూరితో కూడిన బాండు పత్రాలను ఇచ్చి మోసం చేశారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గడపగడపకు గురించి వివరిస్తుంటే ఆనాడు వెంటనే ఆరు సూర్యుడు సూర్యుటిలతో కూడిన బాండ్ పత్రాలను ఛీ తమా అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ పథకాలను ఇస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు మోసం ఎలా ఉంటాది అంటే 2020 విజన్ ఆంధ్రప్రదేశ్ అపురూపంగా తీర్చిదిద్దుతామనె ముందుకు వచ్చి మోసం చేశారన్నారు. ఇప్పుడు 2047 విజన్ విడిపోయిన ఆంధ్రప్రదేశ్ అపురూపంగా తీర్చి చూద్దామని మళ్లీ ప్రజలను మోసం చేయడం కాదన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ క్రాప్ ఇన్సూరెన్స్, రైతులకు వడ్డీ తకాలనీ సజావుగా వచ్చేవి అన్నారు. బాబు మోసం చేసిన పథకాలను క్యూఆర్ కోడ్ తో ఓపెన్ చేసి ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ఆళ్లగడ్డ పాలన గురించి చెప్పనవసరం లేదని కొత్తగా ఎస్సీ సోదరులకు మంజూరైన రుణాల



గురించి 17% శాతం వారికి ఇవ్వాలని లేని పక్షంలో మీకు సబ్సిడీ వర్తించదని కొత్తగా టాక్స్‌లనువసూలు చేస్తున్నారన్నారు. కోళ్ల టాక్స్ బస్సులో టాక్స్ ఇసుకటాక్స్‌లగురించి చెప్పనవసరం లేదని ఆయన ఎద్దేవచేశారు. కావునఈ మోసాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని కోరారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసే రానున్న స్థానిక సంస్థల్లో నీ స్థానాలను కైవసదిశగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల అధ్యక్షుడు,వీరభద్రుడు, మాజీ జెడ్పీటిసి రామ గురువిరెడ్డి, రైతు నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, పత్తి నారాయణ, మల్లికార్జున్రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త చక్రం సంస్థల అధినేత జిల్లా బేస్బాల్ అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, ముల్లా రఫీ ఖాదర్ బాషా, పెద్ద రాముడు, సప్తగిరి లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి మండల వైసీపీ యువజన అధ్యక్షుడు పెయింటర్ షరీఫ్ బాల బుజ్జి, సర్పంచులు రేనాటి బాలేశ్వర్ రెడ్డి షరీఫ్, గోవిందయ్య ఈదుల సరోజమ్మ, స్వామిరెడ్డి, మల్లారెడ్డి, ఒలిసా గారి షరీఫ్ రఫీ, సుదర్శన్ రెడ్డి వేణుగోపాల్, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చేసిన పాపాలు పండుతున్నాయి.. ఇక దేవుడు కూడా కాపాడలేదు

**- మాజీ సీఎం జగన్ పై బీవీ ఫైర్**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లు జగన్ చేసిన పాపాలు ఇప్పుడు పండుతున్నాయి. ఒక్కొక్కటిబయటకువస్తున్నాయి. ఇక మాజీ సీఎం జగనన్ను ఇక దేవుడు కూడా కాపాడలేదని ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో పర్యటించారు. గ్రామంలోని చాకలివీధిలో నిధులు రూ.43 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి భూమి



సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

పూజ చేశారు. అ ప్రాంతంలోని ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రాయల సీమ రైతులకు, ప్రజలకు, నిరుద్యోగులకు చేసిన మోసం అంతాఇంతాకాదని ఇక రైతులకు తీవ్రఅన్యాయం చేశాడన్నారు. ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవుల, ప్రాజెక్టులను ఎక్కడివి అక్కడే నిపివేసిన పాపం అయనను వెంటాడుతుందని రాయల సీమకు క్యాన్సర్ గడ్డ లాంటివాడని ప్రజలు ఆపరేషన్ చేసి తీసివేయాలని ఆయన ఎద్దేవచేశారు.

# ప్రజలను మోసం చేసిన కూటమిని నిలదీద్దాం

**మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** 2024 సార్వత్రిక ఎన్నికలలో అడ్డగోలుగా, అక్రమంగా, ఈవిఎంలను ట్రాప్ చేసి అనధికారికంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వాన్ని వారు చేసిన మోసాలను నిలదేసేందుకు ప్రజలతో కలిసి వైయస్‌ఆర్‌సిపి ముందుంటుందని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో మంగళవారం మండల, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబు షూరిటీ...మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఇంటింటికి వంచన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఏడాది కాలంలో సంక్షేమ పథకాలు అందక ప్రతి కుటుంబం ఎంత నష్టపోయిందనే వంటి అంశాలను ప్రజలకు వివరించామన్నారు. కూటమి ప్రభుత్వంపై పోరాడేందకు, ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు ప్రజలు, రైతులకు అండగా వైయస్ ఆర్‌సిపి నిలుస్తుందని ఆమె భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కూటమి చేసిన మోసాల గురించి గ్రామ మహిళలకు వివరిస్తున్న కంగాటి శ్రీదేవమ్మ

వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వైకాపా మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఆర్‌టిఐ విభాగ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, శరభారెడ్డి, నియోజకవర్గ అనుబంధ విభాగాల పంచాయితీరాజ్ అధ్యక్షులు శ్రీరామ్‌రెడ్డి, సోసల్‌మీడియా అధ్యక్షులు గట్టు ఆరీఫ్, రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రాధాకృష్ణారెడ్డి, ఎల్లరాముడు, గోవర్ధనగిరి వైకాపా నాయకులు రంగారెడ్డి, దలవాయి కేశవ్, మండల కల్చరల్ అధ్యక్షులు రంగడు, మల్లి, శేఖర్, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీ అధికారికి సన్మానం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో మంగళవారం పశువైద్యాధికారి కే. ప్రవీణ్ కుమార్ ను స్థానిక గ్రామస్తులు పశు ,గొర్రల యజమానులు,ఘనంగా సన్మానిచ్చారు. మండలంలో పశు వైద్యాధికారిగా ఉత్తమ సేవలు అందించి ప్రజల మనసులను చురగొన్న డా,, ప్రవీణ్ కుమార్ గత నెలలో సాధారణ బదిలో భాగంగా పత్తికొండకు బదిలీ కావడంతో అయన చేసిన సేవలను దృష్టిలో ఉంచుకోని పశుయజమానులు, గర్రెల యజమానులు మండల పశువైద్య హాస్పిటల్ నందు మంగళవారం శాలువా కప్పి, పూల మాల ధరించి ఘనంగా సన్మానించారు, ఆయనతో పాటు అసిస్టెంట్‌గా సేవలందినందుకు గాను రామకృష్ణ కు సన్మానం లభించింది. ఈసందర్బంగా డా,, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో పనిచేయడం చాలా సంతోషాన్నిచిందని మీరు చూపిన అభిమానం ఎప్పటికి గుర్తుంచుకుంటానని ఆనందం వ్యక్తం చేశారు.



మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ను సన్మానిస్తున్న పశువైద్య సిబ్బంది

# ఆళ్లగడ్డ లో ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం భారత జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి.అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ



జాతీయ జెండాలతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

అరుణోదయ యుపి స్కూల్‌లో హెచ్ఎం ఇమామ్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన చేస్తూ భారత్ మాతాకీ జై, మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి అమీర్ బాషా మాట్లాడుతూ 1947 వ సంవత్సరము జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా ఆమోదించిన రోజును జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి పౌరుడు మన జాతీయ జెండాకు రూపొందించిన నియమాలను పాటిస్తూ జాతీయ జెండాను గౌరవిస్తూ జాతీయ జెండా విశిష్టతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయజెండా రూపకర్త మన తెలుగుజాతి గర్వించదగ్గ తెలుగుజాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్యను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.

# చిన్నతుంభళంలో చోరీ..రెండు తులాల బంగారు అపహరణ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్న తుంభళం గ్రామానికి చెందిన బుడిజగ్గుల ఈరన్న అనే వ్యక్తి ఇంట్లోకి కొందరు గుర్తు తెలియని వ్యక్తుల చొరబడి రెండు తులాలు బంగారు ఆభరణాలను శనివారం చోరికి గురైంది. బుడిజగ్గుల ఈరన్న తనకుటుంసభ్యులతో కలసి సుంకేశ్వరి గ్రామంలో జరుగుతున్న చర్చీ ప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి చేరుకొని తన ఇంటి తలుపులు తెరిచి చూడగా అందులో రెండు తులాలు బంగారం ఆభరణాలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని భాధితుడ పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు.

# శ్రీ కాళహస్తిశ్వరుడి సన్నిధిలో మంత్రి బీసీ దంపతులు

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వరుడిని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి దంపతులకు మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో, ఆర్అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు మంత్రి బిసి దంపతునలు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంభ సమేత శ్రీకాళహస్తి శ్వరుణ్ని దర్శనం చేసుకున్నారు. మంత్రి దంపతులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం ఆలయ పురోహితులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి దేవాలయం ప్రాశస్త్యం గురించి మంత్రి దంపతులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వివరించారు.



శ్రీకాళహస్తీశ్వర సన్నిధిలో మంత్రి బీసీ దంపతులు

# ఎరువుల దుకాణాలు తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఏడిఏ, ఎంఏఓలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాలలోని రిజిస్టర్లను, గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించినట్లు పత్తికొండ ఏడిఏ ఏ.మోహన్ విజయ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటరమణ ట్రేడర్స్, మన గ్రోమోర్, అర్పిత క్రాప్ కేర్ సెంటర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్, ఈపాస్ యంత్రం, భౌతిక నిల్వలను పరిశీలించామని పత్తికొండ ఏడిఏ ఏ.మోహన్‌విజయకుమార్ అన్నారు. రైతులకు యూరియా ఎరువును ఈపాస్ యంత్రాల ద్వారా ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. అదేవిధంగా మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు ఉచితంగా ఎల్‌ఆర్‌జి 52 కంది రకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.అక్బర్‌భాషా, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సమాజంలోని అన్ని వర్గాల వారికి సాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని పాణ్యం మండలం గగ్గటూరు సర్పంచ్ సద్దల పద్మావతి తెలిపారు. మంగళవారం నంద్యాల నుండి పోలూరు వెళ్లే దారిలో ఉన్న జీవనజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్సిపి నాయకులు, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనము ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు సేవ చేస్తే దేవునికి సేవచేసే నట్లేనని ,అభం శుభం తెలియని ఆ పాఠశాల విద్యార్థులకు తన వంతుగా ఈరోజు భోజన సదుపాయం ఏర్పాట్లు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శాఖాంబరీ దేవిగా కాళికామాత అమ్మవారు

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :



మండలంలోని చిన్న కందుకూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయ సమీపంలో ఉన్న కాళికామాత అమ్మవారు ఆషాఢ మాసం చివరి మంగళవారం శాకంబరీ దేవిగా(కూరగాయలతో) దర్శనమిచ్చారు. భక్తులు ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం కాళికామాత అమ్మవారిని రకరకాల కూరగాయలతో అలంకరించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మట్కా బీటర్ అరెస్టు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలో కురువ మహదేవ్ అనే వ్యక్తి గ్రామంలో మట్కా తో పాటు బెల్టుషాపులు,కర్నాటక మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం అందుకున్న పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి. పోలీసు సిబ్బంది మంగళవారం వ్యక్తి పై దాడి చేసి కరువ మహదేవ్ వద్ద నుంచి వంద లాది కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లును రూ. వెయ్యిరూపాయలు నగదును స్వాధీనం చేసుకుని అతని పైకేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు.

# వైస్సార్సీపీ అనుబంధ విభాగ సభ్యుల ఎన్నిక



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ బలోపేతానికి అనుబంధ విభాగలు కీలకం కానుండగా, వైసీపీ అనుబంధ విభాగలను నియమించింది ఇందులో భాగంగా సి. బెళగల్ గ్రామానికి చెందిన బోయ తిరుమలేష్‌ను వైస్సార్సీపీ జిల్లా విద్యార్థి విభాగ సభ్యుడుగా నియమించారు.తెలుగు దస్తగిరి వైస్సార్సీపీ మండల యువజన విభాగ అధ్యక్షుడుగా,మండల వైస్సా ర్సీపీ మైనారిటీ సెల్ విభాగ అధ్యక్షుడుగా మహమ్మద్ హనీఫ్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు కోడుమూరు సమన్వయ కర్త, మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిపుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఎస్ యం.బాష, సర్పంచ్ పాండురంగన్న, తులసి రెడ్డి,గోపాల్,టిజి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు ప్రత్యేక దృష్టిపెట్టారని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మేశ్వరమైన్స్‌కు భూమి పూజ చేసి, దాదాపు 8 ఇంచుల వాటర్ సప్లైను పట్టణంలోని సరఫరా అవుతుందనీ, ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం అవుతుందని ఎల్ఈ. జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. అదేవిధంగా క్రిష్ణగిరి మాదన్న చెరువు నుండి క్రిష్ణగిరి మోడల్ స్కూల్ దగ్గర ఫిల్టర్ చేసి వెల్దుర్తి గ్రామానికి నీటి సరఫరా చేసే స్కీం చాలా రోజుల నుండి నీటి సరఫరా జరగలేదని, ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు ప్రత్యేక చొరవతో పైప్‌లైన్ లీకేజిలకు మరమ్మతలు చేయించి నీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు, శ్రీనివాసులు, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు వడ్డె మహేష్‌బాబు, వడ్డె మల్లికార్జున, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, హరి, రంగస్వామి, రఘు, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ మునెప్ప, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీనాథ్, కాంట్రాక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.



బోరుకు భూమి పూజ చేస్తున్న ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్

# మాండ్ర సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నేతలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాపురం వైసీపీ కీలక నేత అతనితోపాటు దాదాపుగా 150 మంది నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో మండల టిడిపి కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతనడిపి నాగన్న మాజీ సర్పంచ్‌పెద్దహుస్సేనయ్యా, బీసీ శ్రీరాములు, బోయవీరన్న ,సుల్తాన్ ,ఓబులేష్ ,బాలస్వామి ,ఆంటోనీలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా మాండ్ర శివానందరెడ్డిఆహ్వానించాడు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి టిడిపి పార్టీలోకి చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి గెలుపునకు కృషి చేయాలని టిడిపిని గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధి బాటలో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి తిమ్మాపురం టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి కమతం రాజశేఖర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం..

**పాములపాడు,మేజర్ న్యూస్:** నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు మండలంలో ఉన్న మిట్టకందాల గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటికి టీడీపీ" కార్యక్రమంలో భాగంగామిట్టకందల గ్రామ నాయకులు,జి.హరిప్రసాద్,మాజీ సర్పంచ్, మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిట్టకందల గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిట్టకందల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో గత వైసీపీప్రభుత్వం అప్పులమూటను అప్పగిస్తే,



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందించాము. తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అంతమందికి కూడా ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. పాఠశాలలో మెరుగైన సదుపాయాల కోసం రూ.2 వేలు ఉపయోగిస్తున్నామన్నారు.రైతుల్నిఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.త్వరలోనేమహిళలకుఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు చేయనున్నామన్నారు.నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజలకీ వివరించారు.ఈ కార్యక్రమంలో హరినాథ్‌రెడ్డి,ఎంపిపి వెంకటేశ్వర్ రెడ్డి, గోవిందు, నాగరాజు,ఎమ్మార్పీఎస్ స్వాములు, శంకర్ స్వామి, రాయపాటి గోవిందు, మాజీ సర్పంచ్ హరిప్రసాద్, వినోద్ ,రాము,డిప్యూటీ ఎమ్మార్వో పటాన్ బాబు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలను అభినందించిన బిసి రాజారెడ్డి

**కరాటే తో ఆత్మ రక్షణ తోపాటు శారీరక దృఢత్వం**

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు.ఈనెల 20వ తేదీ కడప పట్టణంలోజరిగిన నాలుగో సౌత్ ఇండియా కాంపిటీషన్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కడపలో జరిగిన కరాటే సౌత్ ఇండియన్ కాంపిటీషన్లో బనగానపల్లె మండలం పలుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు లక్ష్మీ ప్రియ, పద్మప్రియ, మైథిలి , భవిత , సిద్ధార్థ గౌడ్ ,పల్లవి , మోహిత్ లు పాల్గొని ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. ఇద్దరు గోల్డ్ మెడల్, మరోఇద్దరు రజతపతకాలు, మిగిలిన వారు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు కరాటే భాష, కరాటే మాస్టర్ చంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కరాటే విజేతలు బిసి రాజారెడ్డిని కలిశారు. ఈమేరకు బిసి రాజారెడ్డి విజేతలకు మెడల్స్ వేసి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థి దశలోని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక దృఢత్వం, మానసికంగా ఉల్లాసం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి బనగానపల్లెకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజేతలకు సూచించారు.విద్యార్థిని విద్యార్థులను కరాటే లో ప్రోత్సహిస్తున్న మాస్టర్లను ప్రత్యేకంగా బిసి రాజారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో చోటు, ఫిదా పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న బీసీ రాజారెడ్డి

# డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్‌తో వెంటపడుతున్న పోలీసులు

(మొదటి పేజి తరువాయి)

మద్యం దుకాణం వద్ద బయట కూర్చొని తాగినా, తాగిన వారి పక్కనున్నా ఓపెన్ డ్రింక్ పేరుతో స్టేషన్‌కు తీసుకొచ్చి వారి సెల్‌ఫోన్లు లాక్కొని రూ.1000ల నుండి రూ.5వేల వరకు జరిమానాలు వేసి బాదడంతో పాటు జరిమానా చెల్లించని వారిని జైలుకు పంపుతు న్నారు. అదేవిధంగా తాగి ద్విచక్ర వాహనాన్ని నడిపితే రూ.5వేల నుండి రూ.10వేల వరకు కోర్టు ద్వారా జరిమానాలు విధించి మందుబాబుల జేబులకు భారీగా చిల్లులు పెడుతున్నారు. కొన్ని చోట్ల మందుబాబులు జరిమానాలు కట్టలేక పోలీస్ స్టేషన్‌లలోనే గొడవలకు దిగడం, రాజకీయ నాయకులతో ఫోన్లు చేయించడం పరిపాటిగా మారింది. అయితే పోలీసులు మాత్రం తమకేమీ తెలియదని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత కోసం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. జిల్లాలోని కొన్ని స్టేషన్లలో అయితే తాగుబోతుల నుండి రూ.5వేలు, రూ.10వేలు జరిమానాలు కట్టలేని వారి వద్ద నుండి అందినకాడికి దోచుకోవడం పరిపాటిగా మారింది.పోలీసుఉన్నతాధికారులు మాత్రం రోజు ప్రతి స్టేషన్ నుంచి 10మంది డ్రంక్ అండ్ డ్రైవ్, 10మంది ఓపెన్ డ్రింక్ కేసులు నమోదు చేసి చలానాలు కట్టించాలని ఒత్తిడి తేవడంతో కిందిస్థాయి పోలీసులు, స్టేషన్ సిబ్బందికి తలనొప్పిగా మారింది. దీంతో చేసేదేమీ లేక అమాయక మందుబాబులను స్టేషన్‌కు పట్టుకొచ్చి ఇబ్బంది పెడుతున్నారు. ఎక్కడో ఊరి బయట ప్రశాంతంగా తాగుతున్నా, తాగి కారు, బైక్‌లపై వెళుతున్నా ఎత్తుకొచ్చి కేసు నమోదు చేయడంతో మందుబాబులు ప్రభుత్వం, పోలీసులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తాగేది కొంత చలానాలు కట్టేది కొండంతా ఇదేమి ప్రభుత్వమని పోలీసులపై మందుబాబులు దుమ్మెత్తిపోస్తున్నారు. అయితే కొన్ని చోట్ల మాత్రం రాజకీయ నాయకులు చెబితే కొంతమందిని ఎలాంటి చలానాలు లేకుండా, జైళ్లకు పంపకుండ ఎంతోకొంత ముడుపులు తీసుకుని వదిలేస్తున్న సంఘటనలు కూడా లేకపోలేదు. ప్రభుత్వం రోడ్లపైనే మందుషాపులు పెట్టి తాగండి..తాగి చలానా కట్టండి..అన్నట్లుగా వ్యవహరిస్తుందని మందుబాబులు ఆరోపిస్తున్నారు. స్టేషన్ పోలీసులే కాకుండ ట్రాఫిక్ పోలీసులు కూడా వెంట పడుతుండడంతో మందుబాబులు ఎలా తప్పించుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఒకానొక సమయంలో కిందపడి గాయాలపాలై, మృతిచెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. నేరాలు, హత్యలకు పాల్పడిన వారిని కూడా ముసుగేసి చూపిస్తారని కానీ తాగుబోతులను మాత్రం ఫోటోలు తీసి బహిరంగంగా చూపిస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు డ్రంక్‌అండ్‌డ్రైవ్, ఓపెన్ డ్రింక్‌లపై చలానాలు తగ్గించాలని మందుబాబులు కోరుతున్నారు.



ఓపెన్ డ్రింక్ చేస్తున్న అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు(ఫైల్‌ఫోటో)



డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో చలానాలు విధిస్తున్న పోలీసులు (ఫైల్ ఫోటో)

# పీర్ల జార్తలలో పాల్గొన్న భార్గవ్ రామ్ నాయుడు

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డబ్బ్యా గోవిందిన్నె గ్రామ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు పీర్ల జార్తల కార్యక్రమంలో ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు పాల్గొని ఫాతేహాలు చేయడం జరిగింది ముందుగా గ్రామ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో భార్గవ్ రామ్ నాయుడు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మూల పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలో జరిగే పీర్ల జార్తల కార్యక్రమనికి ఆహ్వానించిన ముస్లిం సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అయన తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు గ్రామ టిడిపి నాయకులు ముస్లిం సోదరులు ప్రజలు పాల్గొన్నారు .



పీర్లకు ఫాతేహాలు నిర్వహిస్తున్న భార్గవ్ రామ్ నాయుడు

సూర్య



# మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి
- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి
- రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజా



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని వాటిపట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థినిలతో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజఅధ్యక్షతన మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, హక్కులు, మహిళా సాధికారత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం, మహిళా కమిషన్ ప్రాధాన్యతలు, తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శైలజ మాట్లాడుతూ మహిళా కమిషన్ బాధ్యతలో భాగంగా మహిళా భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని వాటితో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ కూడా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్‌కు కళాశాల యువతలు, మైనర్ బాలికలు బాధింపబడడం, మానసిక శారీరక హింస, ఇతర ప్రలోభాలకు లోనవ్వడం పట్ల వస్తున్న ఫిర్యాదుల పట్ల క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కమిషన్ లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇతర జిల్లాలతో పోలిస్తే నంద్యాల జిల్లాకు సంబంధించి కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందన్నారు. అందులో వెలుగొండలో మైనర్ బాలికపై జరిగిన సంఘటన సుమోటోగా తీసుకుని నివారించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ఇచ్చిన గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే పదిశాతం క్రైమ్ రేట్ తగ్గడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళల సంరక్షణ కోసం 156శక్తిటీమ్స్‌తో పనిచేయడంతో పాటు వివిధ ప్రాంతాలలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలు ఏమిటి, మహిళల రక్షణ, భద్రత, సాధికారతలపై ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి మహిళలు, పిల్లల భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ జిల్లాలో పర్యటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ఇక్కడ శిశు గృహ, డిసిపియు యూనిట్, ఒన్‌స్టాప్ సెంటర్ లేవు. గత ఒక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవన్నీ ఏర్పాటు చేసుకుని మహిళా సంక్షేమ శాఖను బలోపేతం చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. స్వరాగ్ భవన్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ రెండు ఇన్‌స్టిట్యూషన్స ఏర్పాటు చేసుకోవాలని వీటికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులలో 1663 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయని ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులు, అత్తమామలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నాం. అడిషనల్ ఎస్పీ జావలి మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు, కళాశాల ల్లో చదువుతున్న అమ్మాయిలు శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అనంతరం చాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈసమావేశంలో కమిషన్ సభ్యురాలు బేగం, ఐసిడిఎస్ పిడి లీలావతి, సిడిపిఓలు అనుబంధ శాఖల అధికారులు, కళాశాల యువతులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**– నగరపాలక కమీషనర్ పి.విశ్వనాథ్**



మాట్లాడుతున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై లీకైన 1200 ఎంఎం(డ యామీటర్ల)పైప్‌లైన్ మరమత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్‌నగర్ నీటిశుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ సోమవారం లీకేజీ ఏర్పడిందని, దీంతో వెంటనే మరమత్తు పనులను ప్రారంభించామని తెలిపారు. తద్వారా బుధ,గురువారాల్లో నగరవ్యాప్తంగా త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని దీనిని నగర ప్రజలు గమనించి సహకరించాలని కమీషనర్ కోరారు. కల్లూరు ప్రాంతానికి హంద్రీనీళ్లు అబ్బాస్‌నగర్‌లోని 3ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో ఉన్న కల్లూరు వార్డులకు త్రాగునీటిని మరింత మెరుగ్గా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హంద్రీనది నీటిని టిడ్కో వద్దనున్న ప్రెషర్ ఫిల్టర్ ద్వారా అబ్బాస్ నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీటిని పంపింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఫలితంగా పరిసర వార్డుల్లో ఉన్న దాదాపు 30వేల మంది ప్రజలకు సరిపడా నీటిని అందించేందుకు దోహదపడుతుందన్నారు. టిడ్కో గృహాల సమీపంలో హంద్రీనది నీళ్లు, ప్రెషర్ ఫిల్టర్లను మంగళవారం కమీషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, డిఈఈలు మనోహర్ రెడ్డి, నరేష్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజా సమస్యలకు పరిష్కారం

**– ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



ఎమ్మెల్యే కోట్లకు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజల సంతోషమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 21వ రోజు మంగళవారం పట్టణంలోని 4వ వార్డు నందు ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజలకు కూటమి అందించిన పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామ దేవతల కుంభోత్సవం



దేవతలకు పూజలు చేసిన దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో గ్రామ దేవతలైన శ్రీ కోల్లాపురమ్మఅవ్వ,శ్రీ బంగారమ్మఅవ్వ దేవతల కుంభోత్సవ కార్యక్రమం ఆషాడమాసం మంగళవారం భక్తులు వైభవంగా నిర్వహించారు.గంగిపూజను చేసి బీరప్ప డోళ్ళు మహిళల కళసలతో కుంభోత్సవాన్ని గ్రామంలో ఊరేగింపు చేశారు.దేవాలయాల్లో దేవత మూర్తులకు అభిషేకాలు ప్రత్యేకంగా పూజలు మహామంగళారతి చేశారు.గ్రామంలో ఇంటిల్లిపాదిగా తీపి పదార్థలు చేసి దేవతలకు నైవేద్యాలను సమర్పించారు.మొక్కుబడులు తీర్చుకున్నారు.సకాలంగా వర్షాలను కురిపించి పాడిపంటలు చక్కగా పండేలా దీవించమ్మా అంటు భక్తులు మొక్కుకున్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.



మహిళల కళసల ప్రదర్శన,కుంభోత్సవ కార్యక్రమం

## చతుర్మాస దీక్షను మఠం పీఠాధిపతి స్వీకరణ

**– శ్రీ రాఘవేంద్రుల బృందావనానికి ప్రత్యేక పూజలు**

**– మఠంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి చతుర్మాస దీక్షలు, ఆచారాలను ఆచరించి దీక్షను స్వీకరించారు. ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. అలాగే మఠంలో ఉన్న బృందావనాలన్నింటికి ప్రత్యేక పూజలు చేశారు. 48రోజులు ఈ దీక్షలో పీఠాధిపతి కొనసాగుతారు. మంత్రాలయం గ్రామ పొలిమేర దాటకుండా మఠంలోనే జాపతపాలు అనుష్టానం చేస్తారు. ఈ పవిత్ర చతుర్మాస కాలంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అధ్యాత్మిక సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమాలన్ని భక్త పరవశ్యంలో జరుగుతాయి. మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ శ్రీనివాసరావు, సురేష్, ఐపి నరసింహస్వామి, వ్యాసరాజాచార్, శ్రీపతాచార్, అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

**– రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి**



ఆలయ అభివృద్ధి పై చర్చిస్తున్న మంత్రులు, తదితరులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నవనందులలో ఒకటైన ప్రథమ నందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఆలయ అభివృద్ధిపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి నారాయణ రెడ్డి నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా మంత్రి ఫరూక్ శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై మంత్రి నారాయణ రెడ్డితో చర్చించారు. ఆలయ మాడవీధులు, నీటి ట్యాంక్ నిర్మాణం కోసం నిధులు విడుదల చేయాలని మంత్రిని ఫరూక్ కోరారు. ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తామని మంత్రి ఆనం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మంత్రులు ఫరూక్, నారాయణ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైలం డ్యాం బ్యాక్ వాటర్‌లో విస్తరిస్తున్న గుర్రపు డెక్క

- 2018-2024 లో కూడా జలాశయంలోకి భారీగా గుర్రపు డెక్క
- నిర్లక్ష్యం చేస్తే ఆకు కుళ్ళి నీరు కలుషితమయ్యే ప్రమాదం..?
- గుర్రపు డెక్కను తొలగించాలని
- ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి





డ్యామ్ బ్యాక్ వాటర్ లో విస్తరించిన గుర్రపు డెక్క ఆకు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నది పరివాహక ప్రాంతాల్లో పెరిగే గుర్రపు డెక్క ఆకు ప్రవాహం లో శ్రీశైలానికి భారీగాకొట్టుకు వచ్చి డ్యామ్ బ్యాక్ వాటర్ లో విస్తరిస్తోంది.గతంలో 2018 తో పాటు గత ఏడాది కూడా ఈ గుర్రపు డెక్క జలాశయం వెనుక వైపు విస్తరించటంతో అధికారులు ఓ కాంట్రాక్టర్కు దానిని తొలగించే పనులు అప్పచెప్పి బోటు ద్వారా ఆ గుర్రపు డెక్క తొలగించే ప్రక్రియ చేపట్టారు.మరలా ఈ ఏడాది కూడా వరద ప్రవాహం ప్రారంభ సమయం నుండి కొంచెం కొంచెంగా ప్రవాహానికి కొట్టుకొని వచ్చి డ్యామంతా విస్తరించే అవకాశం ఉందని తద్వారా కొద్దిరోజులకి ఆకు కుళ్ళిపోయి నీరు కలుషితం అవడంతో పాటు విషంగా మారే అవకాశం ఉందని పలువురు తెలిపారు.మరోవైపు చేపలకు కూడా ప్రమాదమేనని పలువురు హెచ్చరిస్తున్నారు.శ్రీశైలం ప్రాజెక్టు కాలనీవాసులకు నేరుగా డ్యామ్ నుంచి వాటర్ ను ఫిల్టర్ హౌస్ ద్వారా కాలనీకి సరఫరా చేస్తుంటారు.తద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.జలాశయం బ్యాక్ వాటర్ లో విస్తరించిన ఆకును తొలగించాలని ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే ప్రజా సంఘాల నాయ కులు వై. ఆశీర్వాదం,చిన్న మారెన్న, నాగరాజు తదితరులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా జల వనరుల శాఖ అధికారులు దృష్టి సారించి ఈ గుర్రపు డెక్క విస్తరించకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు.